క్లుప్తంగా

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



ఆర్మూర్‌టౌన్‌: యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా దూరంగా ఉండాలని ఏసీపీ జగదీష్ చందర్ అన్నారు. మండలంలోని మంథని గ్రామంలో మంగళవారం కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గ్రామంలోఎవరైన అనుమానితులు తిరుగితే సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చన్నారు. అత్యవసర సమయంలో 100 డయల్ చేయాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో పోలీసు కవాతు నిర్వహించారు. అలాగే ఆధారాలు చూపని 37 బైకులను సీజ్ చేశారు. ఎస్‌హెచ్‌వో సురేష్‌బాబు, ఎస్సైలు గంగాధర్, అంజమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



బాల్కొండ: మెండోరా మండల పరిధిలో పోలింగ్ కేంద్రాలను మోడల్ కండక్ట్‌కోడ్ సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున్న ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న రాజకీయ పార్టీల జెండాలను, ఫ్లెక్సీలను తొలిగించారు. తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై శ్రీనివాస్ ,ఎంపీవో సాయిలు, ఆర్‌ఐ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో 'మేరీ మాటీ- మేరా దేశ్'



బాల్కొండ: ఢిల్లీలో నిర్మించనున్న అమరవీరుల స్మృతివనం నిర్మాణం కోసం బీజేపీ నేతలు నియోజకవర్గం పరిధిలో మేరీ మాటీ-మేరాదేశ్ కార్యక్రమం కింద మట్టిని సేకరించారు. ఈసందర్భంగా మంగళవారం సేకరించిన మట్టిని బాల్కొండకు తీసుకువచ్చి, కార్యక్రమాన్ని ముగించారు. నాయకుడు మల్కన్నగారి మోహన్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో అన్ని మండలాల నుంచి తీసుకువచ్చిన మట్టిని బాల్కొండలో ఒక్కచోట చేర్చామన్నారు. అనంతరం ఢిల్లీకి పంపుతామన్నారు. నాయకులు శ్రీనివాస్ తదితరులున్నారు.

గల్ఫ్ కార్మికుల పేర్లు తొలగించొద్దు

భీమ్‌గల్: ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి పేర్లను రేషన్ కార్డుల నుంచి తొలగించవద్దని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ బెహరన్ శాఖ అధ్యక్షుడు తోట రమేష్ ఒక ప్రకటనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న 15లక్షల తెలంగాణ వలస కార్మికులు పొట్టకూటి కోసం అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులో పేరు లేకపోతే వారు సంక్షేమ పథకాలు కోల్పోతారని, ఈ కేవైసీ ప్రక్రియలో గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని కోరారు.

మంత్రికి కుల సంఘాల మద్దతు



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్ గ్రామంలో మంగళవారం వివిధ కుల సంఘాల ప్రతినిధులు వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా తీర్మానాలు చేశారు. ఈమేరకు అంబేడ్కర్ మాదిగ సంఘం, పద్మశాలీ సంఘం, శాలివాహన కుమ్మరి సంఘం, వీసీ తండా, కేసీ తండాల సభ్యులు తీర్మాన ప్రతులను బీఆర్‌ఎస్ నాయకులకు అందజేశారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



కమ్మర్‌పల్లి/వేల్పూర్: కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాల్లోని వివిధ పాఠశాలల్లో మంగళవారం డీటీఎఫ్ రాష్ట్రస్థాయి మహా సభల వాల్ పోస్టర్లను సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాజిక చైతన్యం కోసం ఈనెల 15, 16, 17వ తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక మహాసభలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. సభలకు సంఘ సభ్యులు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంతన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజన్న, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

కులమతాలకు అతీతంగా నగరాభివృద్ధి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా
- నగరంలో మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం



మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా

నిజామాబాద్‌నాగారం: కులమతాలకు అతీతంగా నిజామాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తున్నామని, నగరంలోని మున్నూరుకాపులకు అండగా ఉంటానని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా పేర్కొన్నారు. నగరంలోని విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘంలో మంగళవారం సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హైదరాబాద్‌కు ధీటుగా నగరంను అభివృద్ధిలోకి తీసుకెళుతున్నామన్నారు. నగరంలో రహదారులు, మున్సిపాలిటీ భవనం, మినీ ట్యాంక్‌బండ్, వైకుంఠధామాలు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. మరోసారి గెలిపిస్తే నగరంలో 24 గంటల పాటు మంచినీటిని అందిస్తానని తెలిపారు. మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్ఎస్ నాయకులు సుదం రవిచందర్, సిర్పరాజు, దారం సాయిలు, ముచకూరు నవీన్, రామడుగు బాలకిషన్, కార్పొరేటర్లు లావణ్య, ఆకుల హేమలత, మాజీ కార్పొరేటర్ పుప్పాల విజయ బాజన్న, పంచారెడ్డి సూరి, గాండ్ల లింగం, ఎర్రం గంగాధర్, మల్కాయ్ మహేందర్, రంగు సీతారామ్, రవి, పసుల సురేష్, ఎట్టెం మహేష్ పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు చీరల పంపిణీ



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బీడీ కార్మిక సంఘ నాయకులు ఏఎస్ పోశెట్టి

ఖలీల్‌వాడి: నగరంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని పేద మహిళలకు, బీడీ కార్మికులకు చీరలు పంపిణీ చేశామని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, బీడీ కార్మిక సంఘం నాయకులు ఏఎస్ పోశెట్టి తెలిపారు. నగరంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఉద్యమ కాలం నుంచి కూడా మహిళలకు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి యేటా 100 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశామన్నారు. మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మున్నూరుకాపులకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న మున్నూరుకాపు సంఘాల నాయకులు

ఖలీల్‌వాడి: జిల్లాలోని మున్నూరుకాపులకు రెండు ఎమ్మెల్యే టికెట్లను రాజకీయపార్టీలు ఇవ్వాలని జిల్లా మున్నూరుకాపు, నగర మున్నూరుకాపు సంఘం నేతలు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్‌లో మంగళవారం మున్నూరుకాపు సంఘం, నగర మున్నూరుకాపు సంఘం నేతలు సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు తీర్మానాలు చేశారు. నగరంలో 5 సార్లు మున్నూరుకాపు సామాజిక వర్గంకు చెందిన వారు ఎమ్మెల్యేగా గెలుపొందారని, వీరికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇచ్చారని తెలిపారు. గత 10 సంవత్సరాలుగా మున్నూరుకాపులకు సముచితస్థానం లభించడం లేదన్నారు. రాజకీయపార్టీలు మున్నూరుకాపులకు రెండు అసెంబ్లీ స్థానాలు ఇస్తే రాబోయే ఎన్నికల్లో ఆ పార్టీకి మద్దతు ఉంటుందన్నారు. ఈమేరకు సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. డీఎస్ తర్వాత మున్నూరుకాపు నుంచి ప్రాతినిధ్యం లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్నూరుకాపులకు రెండు ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంఘ ప్రతినిధులు ధర్మపురి సురేందర్, బంటు బలరాం, బంటు బాలవర్ధి, శరత్, వైశాక్షి సంతోష్, బొబ్బిలి నర్సయ్య, స్వామి, రాంచందర్,బొబ్బిలి కిషన్, పంచరెడ్డి ఏర్రన్న, రెంజర్ల గంగాధర్, బంటు రమేష్ తదితరులు ఉన్నారు.

నగరంలో 'మేరీ మాటీ- మేరా దేశ్'



మట్టిని సేకరిస్తున్న బీజేపీ నాయకులు

ఖలీల్‌వాడి: నగరంలో మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ 'మేరీ మాటీ- మేరా దేశ్' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నగరంలోని నాందేవ్‌వాడలో ఇంటింటికీ వెళ్లి మట్టిని సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ఢిల్లీలో అమరులైన సైనికుల కోసం స్మృతి వనం నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఇంటింటికి వెళ్లి కలశంలో మట్టిని సేకరించినట్లు తెలిపారు. అనంతరం మట్టిని ఢిల్లీకి పంపించడం జరుగుతుందన్నారు. కార్పొరేటర్ మాస్టర్ శంకర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్, బీజేపీ అర్బన్ అసెంబ్లీ కోకన్వీనర్ రాగి నారాయణ యాదవ్, నాయకులు భరత్ భూషణ్, గంగోనే గంగాధర్, సుగుణ, చైతన్య కులకర్ణి, మురళి, రవికుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్'తోనే ప్రజలకు న్యాయం



ఎడపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న సుదర్శన్‌రెడ్డి

ఎడపల్లి(బోధన్): రాష్ట్ర ప్రజలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ రూపొందించిన ఆరు అంశాలను ప్రజలకు వివరించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రజలను మోసం చేసిందన్నారు. నాయకులు తాహెబ్, పులి శ్రీనివాసరావు, బిల్లా రామ్మోహన్, రాజ్ కుమార్, ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

రెంజల్: బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ధనుంజయ్ మంగళవారం సొంతగూటికి చేరారు. గతంలో కాంగ్రెస్‌ను వీడిన ఆయన 2013లో బీఆర్‌ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పేర్కొన్నారు. నిజామాబాద్‌లోని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి స్వగృహంలో మంగళవారం ఆయనకు మాజీ మంత్రి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. రాంచందర్, మోబిన్‌ఖాన్, జావిద్, సాయిరెడ్డి, రాములు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి



ధర్నా నిర్వహిస్తున్న రైతుకూలీ సంఘ నాయకులు

రెంజల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుకూలీ సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు సంఘ నాయకులు రైతులతో కలిసి మంగళవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. రైతుల సెల్‌ఫోన్లకు రుణమాఫీ వచ్చినట్లు మెసెజ్‌లు రావడంతో వారు బ్యాంకులకు వెళితే, రాలేదంటూ బ్యాంకర్లు పేర్కొంటున్నారన్నారు. దీంతో రుణమాఫీ వచ్చిందండో రాలేదో తెలియక రైతులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాలుకు రూ.3000 అందించాలని డిమాండ్ చేశారు. నాయకులు పుట్టి నాగన్న, మిద్దె పెద్దులు, సంతోష్, బక్కన్న, లక్ష్మన్, పార్వతి, రాజేశ్వర్, నసీర్, పోశెట్టి, మైసయ్య, సాయిలు, రవి పాల్గొన్నారు.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న నాయకులు

భీమ్‌గల్: బీసీలకు రావాల్సిన వాటా ప్రకారం చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లను తక్షణమే ప్రకటించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అబ్బగోని అశోక్‌గౌడ్ అన్నారు. భీమ్‌గల్‌లో మంగళవారం సంఘం నూతన కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి అశోక్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. అత్యధిక జనాబా కలిగిన బీసీలకు రాజ్యాధికారం రావాలంటే బీసీలందరూ బీసీలకే ఓటు వేయాలని తెలిపారు. మండలాధ్యక్షుడు గంగారాం, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: బీసీ సంక్షేమ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్రాజు మురళీకృష్ణ నియమితులయ్యారు. ఈమేరకు నగరంలో మంగళవారం ఆయనకు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్స ఆంజనేయులు నియామకపత్రం అందజేశారు. నాయకులు కొయ్యాడ శంకర్, కోడూరి పొశెట్టి, శ్రీలత, చంద్రమోహన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

15న ఆలయంలో వేలంపాట

నిజామాబాద్ రూరల్: మాధవనగర్ సాయిబాబా ఆలయంలో కొబ్బరికాయల ప్రసాదాల వేలంపాటను ఈనెల 15న ఏర్పాటుచేసినట్లు ఆలయ ఈవో శ్రీరాం రవీందర్‌గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. వేలం దక్కించుకున్నవారు కొబ్బరికాయల ప్రసాదాన్ని వచ్చే సంవత్సరం 13 సెప్టెంబర్ 2024 వరకు తీసుకెళ్లడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

రూరల్ ఎమ్మెల్యేకు అండగా ఉంటాం



సిరికొండ: మండలంలోని గడ్డమీదితండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఒంటిప్ప తండాలో 150 కుటుంబాలు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలిపాయి. మంగళవారం తండాలో సమావేశమై ఎమ్మెల్యేకు అండగా నిలబడాలని తీర్మానించారు. తీర్మాన కాపీని సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు రమేష్‌కు అందజేశారు. ఎంపీటీసీ బూలిచందర్, ఉపసర్పంచ్ మల్లేష్, తండావాసులు పకీరా, బన్యా పాల్గొన్నారు.

హెచ్ఎంకు సన్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల (శంకర్‌భవన్) పీజీ హెచ్‌ఎంగా వాసుదేవరావు ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మంగళవారం టీపీసీ రాష్ట్ర అధ్యక్షుడు కేశవ్ కుమార్, జాతీయ ఉపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ మంగళవారం ఆయనను సన్మానించారు. నాయకులు సురేష్, బాబు, గంగాకిషన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

బాల్కొండ: మెండోరా మండల పరిధిలో పోలింగ్ కేంద్రాలను మోడల్ కండక్ట్‌కోడ్ సభ్యులు మంగళవారం పరిశీలించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున్న ప్రభుత్వ కార్యాలయాల్లో, పోలింగ్ కేంద్రాల వద్ద ఉన్న రాజకీయ పార్టీల జెండాలను, ఫ్లెక్సీలను తొలిగించారు. తహసీల్దార్ సంతోష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై శ్రీనివాస్ ,ఎంపీవో సాయిలు, ఆర్‌ఐ సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల కల్పనలో పాలకులు విఫలం



ఆర్మూర్: యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని, ఫలితంగా యువత చెడువ్యసనాలకు బానిసలవుతూ కుటుంబాలకు దూరం అవుతున్నారని పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేఎస్ ప్రదీప్ ఆవేదన వ్యక్తంచేశారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో మంగళవారం పీవైఎల్ జిల్లా మహాసభ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షుడు కిషన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సమావేశంలో ప్రదీప్ మాట్లాడుతూ.. కుల, మతపరమైన భావజా లాన్ని యువకుల్లో నింపుతూ ఓట్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని మోసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. నాయకులు మారుతీగౌడ్, అనీష్, రవి, శ్రీనివాస్, గంగాధర్, దయాల్ సింగ్, విజయ్‌కుమార్, బాలకృష్ణ పాల్గొన్నారు.

లయన్స్ సేవలను మరింత విస్తరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మి

నిజామాబాద్ సిటీ: జిల్లాలో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తరించాలని జిల్లా గవర్నర్ లక్ష్మి సభ్యులకు సూచించారు. నగరంలో లయన్స్ క్లబ్ అనుబంధం లయన్స్ సహారా నూతన కార్యవర్గం ఏర్పాటు అయ్యింది. వినాయక్‌నగర్‌లో మంగళవారం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం నిర్వహించారు. కార్యక్రమానికి లక్ష్మీ హాజరై, మాట్లాడారు. అలాగే లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ సూర్య భగవాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జోన్ అడ్వయిజరీ సమావేశంలో క్లబ్ నివేదికలను చదివి వినిపించారు. ఈసందర్భంగా సభ్యులను సత్కరించారు. అనంతరం లయన్స్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రావు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణాస్వీకారం చేయించారు. క్లబ్ జిల్లా కోశాధికారి నర్సింగ్‌రావు క్లబ్‌లో చేరిన కొత్త సభ్యులకు క్లబ్ ధ్రువ పత్రాలను అందజేశారు. క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న దినేశ్‌కుమార్

సిరికొండ: వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడానికి బీజేపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కులాచారి దినేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో మంగళవారం పార్టీ శక్తి కేంద్రాల ఇన్‌చార్జిల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పాలన దోచుకోవడం-దాచుకోవడం తీరుగా ఉందన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఆస్తులు పెంచుకోవడమే ధ్యేయంగా పని చేశాడని, నియోజకవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేసిన పాపాన పోలేదని విమర్శించారు. బీజేపీతోనే అవినీతిరహిత పాలన సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్, రామస్వామి, లింబాద్రి, రంజిత్‌రెడ్డి, బాబురావు, సాయాగౌడ్, సతీష్, సంజీవ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపిక



సిరికొండ: రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు ఇద్దరు ఎంపికయ్యారు. ఆగస్టులో ఆర్మూర్‌లో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి వర్షిత్, యశ్వంత్‌లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నర్సయ్య తెలిపారు. ఈనెల 12 నుంచి 14 వరకు హైదరాబాద్ ఓయూ మైదానంలో జరిగే రాష్ట్రస్థాయి అండర్-13 మేజర్ లీగ్ బేస్‌బాల్ కప్ పోటీల్లో వీరు పాల్గొంటారని ఆయన తెలిపారు. విద్యార్థులను పాఠశాలలో మంగళవారం అభినందించారు. ఉపాధ్యాయులు గంగారెడ్డి, అనిల్, సంతోష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యేకు మద్దతుగా తీర్మానం



నిజామాబాద్‌నాగారం: నగర ముదిరాజ్ సంఘం సభ్యులు, 25 ముదిరాజ్ సంఘాల తర్పలు వచ్చే ఎన్నికల్లో అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తాకు మద్దతు ప్రకటించారు. ఈమేరకు సంఘాల అధ్యక్షులు-కార్యదర్శులు, కోశాధికారులు మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మద్దతు ప్రకటించారు. సంఘ సభ్యులు వెల్దింగ్ నారాయణ, జాలిగాం గోపాల్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం 28వ డివిజన్‌కి చెందిన కాంగ్రెస్ నాయకుడు పాసుల సురేష్ బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు అర్బన్ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, రామడుగు బాల్‌కిషన్, నవీన్, చంద్రభూషణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,000	వెండి (కిలో)	73,800
22 క్యారెట్స్	55,315	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)


చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	20	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	35	60
జీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	100	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 మ్యాడ్-2023-(తెలుగు)-10.35, 10.30 : స్కంద(తెలుగు)-1.20,7.25 జవాన్(హిందీ)-4.20
స్క్రీన్-2 చిన్న(తెలుగు)-10.40,4.30 మ్యాడ్-2023(తెలుగు)-1.40 జవాన్(హిందీ)- 7.20 మిషిన్ రాణిగంజ్(హిందీ)-10.30
స్క్రీన్-3 చిన్న(తెలుగు)-1.30,7.45, 10.30 మామా మశ్చీంద్ర(తెలుగు)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 మిషిన్‌రాణిగంజ్(హిందీ)-10.00, 10.25 మామా మశ్చీంద్ర(తెలుగు)-1.00 మ్యాడ్(తెలుగు)-4.10 జవాన్(హిందీ)- 7.00
స్క్రీన్-2 ది క్వార్సిస్ట్(ఇంగ్లీష్)-1.00 స్కంద(తెలుగు)- 3.35 మ్యాడ్(తెలుగు)-7.05 చిన్న(తెలుగు)-10.15
స్క్రీన్-3 ది క్వార్సిస్ట్(ఇంగ్లీష్)-10.35 చిన్న(తెలుగు)-1.10 మిషిన్ రాణిగంజ్(హిందీ)-4.10 రూల్స్ రంజన్(తెలుగు)-7.10, 10.30
స్క్రీన్-4 రూల్స్ రంజన్(తెలుగు)-10.00 800(తెలుగు)-1.20 మంత్ ఆఫ్ మధు(తెలుగు)-4.40 ది క్వార్సిస్ట్(ఇంగ్లీష్)-7.40 స్కంద(తెలుగు)-10.15

దేవి మ్యాడ్ (తెలుగు)-11.15,2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్ చిన్న (తెలుగు)
లలితామహల్ మామా మశ్చీంద్ర(తెలుగు)- 11.15 , 6.15 చంద్రముఖి-02 (తెలుగు)-2.15, 9.15
విజయ్ స్కంద (తెలుగు)